శంభో.. శంకరా!

భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పండుగ నేపథ్యంలో రెండు నియోజకవర్గాల్లో శివాలయాలతోపాటు ఇతర ఆలయాల్లో ఉదయం తెల్లవారుజాము నుంచే శివ పార్వతుల కల్యాణాలు. అభిషేకాలు, ప్రత్యేకపూజలు జరిగాయి. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి, శివనామ స్మరణతో మార్మోగాయి.


గోల్నాక డివిజన్‌లోని వీరన్నగుట్ట మహాశివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు


భోలక్‌పూర్ భవాని శంకర ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు


దోమలగూడ గగన్‌మహల్ హనుమాన్ దేవాలయంలో అభిషేకం చేస్తున్న ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ తదితరులు


అభిషేకం చేస్తున్న కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ


దోమలగూడ బాలత్రిపుర సుందరీ దేవి ఆలయంలో అభిషేకం చేస్తున్న దోమలగూడ ఎస్ఐ శాంతి, మాజీ కార్పొరేటర్ టి.రవీందర్


రాంనగర్ రామాలయంలో శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న పూజారులు రమణాచారి. వేణుగోపాల శర్మ తదితరులు

కాశీవిశ్వనాథుని దర్శించుకున్న కార్పొరేటర్




చిక్కడపల్లి: కాశీలోని విశ్వనాథుని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్ కుమార్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ప్రజలందరూ దేవదేవుని దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నామని ఆమె తెలిపారు.


దేవుని తోటలోని భవాని శంకర ఆలయంలో పూజలు చేసిన ముషీరాబాద్ సీఐ రాంబాబు, తదితరులు


చిక్కడపలి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళాకాంగ్రెస్ రాష్ట్రప్రధానకార్యదర్శి పాకజ్ఞానేశ్వరి రవిప్రసాద్


అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి దశరథ్ దంపతులు


అడిక్‌మెట్‌లో శివాలయంలో జరిగిన పూజల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎం.నాగేష్ ముదిరాజ్, జెల్ల బిక్షపతి తదితరులు


రాంనగర్ రామాలయంలో శివపార్వతుల కల్యాణం కోసం ఏర్పడిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

ముషీరాబాద్/అంబపేట జోన్‌బృందం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రాంనగర్‌లోని రామాలయంలో జరిగిన శివపార్వతుల కల్యాణం, శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రవియాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహ, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్, ఆలయ పూజారులు రమణాచారి, వేణుగోపాల శర్మతోపాటు ధర్మకర్తలు పాల్గొన్నారు. అడిక్‌మెట్‌లో శివాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్, నగర నాయకులు జెల్ల భిక్షపతి పూజలు నిర్వహించారు. కవాడిగూడలోని శివాలయంలో కార్పొరేటర్ జి.రచనశ్రీ. మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, దోమలగూడ ఎస్ఐ శాంతి, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ అభిషేకాలు చేసి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాంనగర్ డివిజన్‌లోని పలు ఆలయాల్లో జరిగిన పూజాకార్యక్రమాలకు కార్పొరేటర్ కె.రవిచారి, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మద్దూరు శివాజీ పూజలు నిర్వహించారు. బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు సాయికృష్ణ యాదవ్ పూజలుచేశారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని శివంలో ప్రత్యేక భజనలు, ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. డీడీకాలనీలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బి.వెంకట్ రెడ్డి, నల్లకుంట కార్పొరేటర్ అమృత, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ పూజలు నిర్వహించారు.


ముషీరాబాద్‌లోని బాపూజీనగర్‌లో అభిషేకం చేస్తున్న భక్తులు


మల్లికార్జునస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న మహంకాళి జిల్లా బజరంగ్ జిల్లా సంయోజక్ రాంరెడ్డి, జగన్‌గౌడ్, నిఖిల్ తదితరులు


రాంనగర్ రామాలయంలో శివరాత్రి పూజలకు హాజరైన భక్తులు

బర్కత్‌పురాలో వైభవంగా మహారుద్రాభిషేకం

బర్కత్‌పుర: బర్కత్‌పురలోని ప్రసాద్ ఎన్‌క్లేవ్ శివపంచాయతనంలో జరిగిన మహారుద్రాభిషేకం స్వర్ణలింగ పాదరస లింగ అభిషేకాలు రజత పుష్ప, అష్టోత్తరపూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది జీఎల్ నరసింహారావు, సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ సమన్వయంలో ఈ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. దంపతులు పాల్గొని శివాభిషేకాలు చేశారు. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం మోహన్‌రావు పాల్గొన్నారు.


మహారుద్రాభిషేకంలో పాల్గొన్న బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు


రాంనగర్ శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న వేణుగోపాల్ శర్మ పాల్గొన్న భక్తులు

ఓయూ వీసీకి సర్ సీవీ రామన్ ఎక్సలెన్సీ అవార్డు


ప్రొ.కుమార్ మొలుగారం

బర్కత్‌పుర, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం సర్ సీవీ రామన్ ఎక్సలెన్సీ అవార్డు-2025కు ఎంపికైనట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ తెలిపారు. ఈనెల 28వ తేదీన అవార్డును ఉస్మానియా యూనివర్సిటీలో ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి

వనస్థలిపురం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందారు. వనస్థలిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్‌కు చెందిన సయ్యద్‌ఇస్మాయిల్(48), ముషీరాబాద్‌కు చెందిన గౌస్(40) ఇద్దరూ అన్నదమ్ములు. వీరు రాంనగర్‌లో పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా బుధవారం ఉదయం వీరిద్దరితోపాటు గౌస్ కొడుకు సులేమాన్(15) తమ ఆటో(టీఎస్09యూసి1392)లో బాటసింగారం పండ్లమార్కెట్ నుంచి పండ్లు కొనుగోలు చేసుకుని తిరిగి రాంనగర్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో వనస్థలిపురం ప్రాగ్మా హాస్పటల్ సమీపంలోకి రాగానే వెనుకనుంచి దూసుకవచ్చిన గుర్తుతెలియని వాహనం వీరి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఇస్మాయిల్, గౌస్‌కు తీవ్రగాయాలు కాగ సులేమాన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు గాయపడిన వారిని చిక్సిత నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ పరిస్థితివిషమించి మృతిచెందారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్సపొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

కవాడిగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దోమలగూడ ఎస్ఐ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...... ఈనెల 10వ తేదీన పెట్రోలింగ్‌లో భాగంగా పోలీస్ సిబ్బంది అటుగా వెళ్తుండగా ట్యాంక్‌బండ్‌పై కొందరు గుమిగూడి ఉండటం గమనించారు. పెట్రోలింగ్ సిబ్బంది అక్కడకు చేరుకొన్నారు. 25 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తుతెలియని యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఉన్నాడు. గుర్తుతెలియని యువకుడు రోడ్డు దాటే క్రమంలో యువకుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లుగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. చికిత్సపొందుతూ యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు దోమలగూడ పోలీసులకు గాని లేదా ఫోన్ నెంబర్ 9849563715లో తెలియజేయాలని ఎస్ఐ కె.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ కేసును దోమలగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతిచెందిన గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీమార్చురీకి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కవాడిగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గాంధీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించి, పోలీసులకు తెలిపారు. దీంతో గాంధీనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీమార్చురీకి తరలించారు. ఎస్‌బీఐ కాలనీలోని హాస్టల్ బాల్కనీలోకి నిద్రపోవడానికి వచ్చిన గుర్తుతెలియని యాచకుడు వచ్చి రెండు రోజుల క్రితమే మృతి చెందాడు. హాస్టల్‌లో బాల్కనీకి ఎవరూ వెళ్లకపోవడంతో అతన్ని ఎవరూ చూడలేదు. మంగళవారం మధ్యాహ్నం తరువాత దుర్వాసన రావడంతో హాస్టల్ నిర్వాహకులు గాంధీనగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ నర్సింహ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్‌టీం రప్పించి వివరాలు సేకరించారు. అతని ఆచూకీ తెలిసిన వారు గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో గానీ లేదా ఫోన్ నెంబర్ 87126 60145లో సమాచారం అందించాలని ఆయన కోరారు.

రైలు ప్రయాణికురాలి పుస్తెలతాడు చోరీ

బర్కత్‌పుర: రైలు ప్రయాణికురాలి బంగారు పుస్తెలతాడును గుర్తుతెలియని దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని గుర్రంగూడకు చెందిన లోకేష్‌చారి కుటుంబసభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వెంకట్రాది ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి కాచిగూడకు వస్తున్నారు. గద్వాల రైల్వే స్టేషన్ వద్ద తన భార్య మెడలోని 23 గ్రాముల బంగారు పుస్తెలతాడును గుర్తుతెలియని దొంగలు తస్కరించారు. దీంతో లోకేష్‌చారి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, మహబూబ్‌నగర్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

ఘనంగా కొలకలూరి పురస్కారాల ప్రదానోత్సవం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కొలకలూరి కుటుంబ సభ్యుల పేరిట ప్రతి ఏటా ప్రదానం చేసే పురస్కారాలను ఈ సారి పలువురు సాహితీవేత్తలను అందజేశారు. బుధవారం తెలుగు వర్సిటీలోని ఆడిటోరియంలో జ్యోతి గ్రంథమాల ఆధ్వర్యంలో కొలకలూరి పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలకలూరి భాగీరథి కవితా పురస్కారం- జూకంటి జగన్నాథం, కొలకలూరి విశ్రాంతమ్మ నాటక పురస్కారం- టీకుమళ్ల వెంకటప్పయ్య, కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం- గడ్డం మోహనరావులకు ప్రదానం చేశారు. వీటితో పాటు డా.పి.వాసు, ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, డా.ఎ.అనురాధ, ఆచార్య టి.రాంప్రకాష్, సుబ్బరాజు తదితరులకు పరిశోధన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త కొలకలూరి ఇనాక్ హాజరై పురస్కారగ్రహీతలను సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొలకలూరి కుటుంబసభ్యుల పేరిట ప్రదానం చేస్తున్న పురస్కారాలను స్వీకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ సాహిత్య ప్రపంచాన్ని కుటుంబానికి పరిచయం చేసిన కుటుంబసభ్యుల గురించి వివరించారు. కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.


పురస్కారగ్రహీతలను సత్కరిస్తున్న అతిథులు

డా.మాడభూషి రంగాచార్య సార్మక పురస్కారం ప్రదానం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రెండు దశాబ్దాలుగా ఏటా పదివేల రూపాయల పురస్కారంతో ఉత్తమ కథా సంపుటికి ప్రదానం చేస్తున్న డా.మాడభూషి రంగాచార్య స్మారక పురస్కారాన్ని 2024 సంవత్సరానికిగాను పి.శ్రీనివాస్‌గౌడ్ రచించిన మార్జినోళ్ల కథాసంపుటికి ప్రదానం చేశారు. రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త విహారి హాజరై కవి పి.శ్రీనివాస్‌గౌడ్‌ను సత్కరించి అభినందించారు.


శ్రీనివాస్‌గౌడ్‌ను సత్కరిస్తున్న అతిథులు

ఐఎస్ఆర్‌జీటీ నూతన కమిటీ నియామకం

రాంనగర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఇండియా సొసైటీ ఆఫ్ రేడియో గ్రాఫర్స్ అండ్ టెక్నాలజిస్టు(ఐఎస్ఆర్‌జీటీ) నూతన కమిటీని బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో సభ్యులు ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఏఎం అన్సారీ, ఉపాధ్యక్షులుగా ఎండీ అహ్మద్, మొయినుద్దీన్, రహీమాసుల్తానా, కార్యదర్శిగా గడ్డం గంగాధర్, ఫైనాన్స్ సెక్రటరిగా బండి లింగరాజు, న్యాయ సలహాదారులు ఎం.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా ఆర్.మోహిని, సురేష్, జేమ్స్ జార్జ్ విద్యాసాగర్, ఎక్స్ అఫిషియో సభ్యులుగా సయ్యద్ సుజాత్‌అలీ, ఎ.ప్రభాకర్, కె.ప్రభాకర్ గౌడ్, కార్యవర్గసభ్యులుగా మహాదేవ్, చిల్లాల్, పాండురంగారెడ్డి, మానస, రమేష్, రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, ఓబులేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అన్సారీ మాట్లాడుతూ త్వరలోనే నూతన మహిళా విభాగం కన్వీనర్ తోపాటు కమిటీని ఏర్పాటుచేస్తామని ఆయన ప్రకటించారు. తమ అసోసియేషన్ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆసుపత్రులలో పనిచేస్తున్న రేడియోగ్రాఫర్స్‌కు ఆధునిక పరికరాలైన ఆర్టిఫిషియల్స్ ఇంటలిజెన్స్‌పై అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ జాతీయకార్యదర్శి డాక్టర్ కేజే.డానియల్, నేషనల్ వెల్ఫేర్ సెక్రటరీ కుమార్ చంద్రన్ పాల్గొన్నారు.



ఇండియా సొసైటీ ఆఫ్ రేడియో గ్రాఫర్స్ అండ్ టెక్నాలజిస్టుల నూతన కమిటీ సభ్యులు

రెండేళ్ల సమస్య.. ఒక్క రోజులోనే పరిష్కారం

కాంగ్రెస్ నేత సంతోష్ కుమార్ చొరవతో డ్రైనేజీ పనులు ప్రారంభం


అడ్డగుట్ట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి పేరుకే కార్పొరేటర్ కానీ ప్రజా సమస్యల్ని పట్టించుకోకపోవంతో‌పై కార్పొరేటర్ పై అడ్డగుట్ట ప్రజలు తీవ్రంగా మండిపతుడుతున్నారు. రెండేళ్ల క్రితం అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో అడ్డగుట్ట డివిజన్‌లో ని నందనార్‌నగర్ కాలనీలో డ్రైనేజీ మంచినీటి పైప్‌లైన్‌ల కోసం రోడ్లను తవ్వి అర్ధంతరంగా నిలిపివేశారు. రెండేళ్ల నుంచి పనులు చేయాలని ఆ కాలనీవాసులు కార్పొరేటర్ ఇంటికి చెప్పులు అరిగిలా తిరిగినా ఫలితం లేకపోయింది. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్, అధికారం భార్యది, పెత్తనం భర్తది కావడంతో కార్పొరేటర్ భర్త లింగాని శ్రీనివాస్‌ను కలుద్దామంటే కలువడూ, ఉదయాన్నే ఇంటికి వెళితే లేడని చెప్పేస్తారు. నందానర్‌నగర్ లో సమస్య పరిష్కారం కావాలంటే ఆ కాలనీ వాసులు ప్రత్యేకంగా సమావేవం ఏర్పాటు చేసుకుని మంగళవారం కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇంచార్జీ సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లిన ఆ కాలనీ వాసులు నందనార్‌నగర్‌లో సమస్యపై విన్నవించుకున్నారు. ఆదం సంతోష్ కుమార్ అప్పటికప్పుడు జీహెచ్ఎంసి ఉన్నతాధికారులకు ఫోన్ చేసి వెంటనే కాలనీలో డ్రైనేజీ, జలమండలి పైప్‌లైన్ పనులు వెంటనే పూర్తికావాలని అధికారులను ఆదేశించడంతోనే శివరాత్రి పండుగ అనేది లేకుండా వెను వెంటనే అధికారులు రంగంలోకి దిగి కాలనీలో అర్ధంతరంగా ఆగిపోయిన పనులను కొత్త పైప్‌లైన్‌లను ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నారు. నలభై ఎనిమిది గంటల్లో పాచ్ వర్క్స్ పనులు పూర్తి అవుతుందని కాంగ్రెస్ నేత మాజీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు గంటరాజు సాగర్ తెలిపారు. వెను వెంటనే సమస్య పరిష్కరించిన ఆదంను ఆ కాలనీ వాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.


చకచకగా సాగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులు


వీరసావర్కర్‌కు నివాళి అర్పిస్తున్న కిషన్‌రెడ్డి, గౌతమ్‌రావు, ఉమాదేవి

వీరసావర్కర్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

బర్కత్‌పుర, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాత కన్న ముద్దుబిడ్డలలో ఒకరైన వీరసావర్కర్ పోరాట పటిమను నేటి యువత మార్గదర్శకంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. వీరసావర్కర్ వర్ధంతి కార్యక్రమం బుధవారం కాచిగూడ చౌరస్తా వద్దగల వీరసావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారిలో వీరసావర్కర్ ఒకరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్‌రావు, కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు ఎక్కాల నంద, చిట్టి శ్రీధర్, బల్వీర్, సుభాష్‌పటేల్, క్షీరసాగర్, బి.బీమ్‌రాజ్, ఆర్.సంతోష్, రవియాదవ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.అభినవ్

వడ్లకొండ కృష్ణ హత్యపై న్యాయపోరాటం చేస్తాం

రాంనగర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): వడ్లకొండ కృష్ణ హత్యపై న్యాయ పోరాటం చేసి అతని హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించే విధంగా కుల నిర్మూలన పోరాట సమితి పోరాటం చేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.అభినవ్ తెలిపారు. బుధవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వడ్ల కొండ కృష్ణ హత్యపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అభినవ్ మాట్లాడుతూ, వడ్ల కొండ కృష్ణది ముమ్మాటికి కులదురహంకార హత్య అని చెప్పారు. అతని కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం పాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఏసురత్నం, అనిల్‌కుమార్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, చైతన్య మహిళా సంఘం నాయకులు జయ, కులనిర్మూలన పోరాటసమితి నాయకులు చంద్రప్ప, సైదులు, ఈఓడబ్ల్యూ నాయకురాలు స్వరూప, అనూష పాల్గొన్నారు.

రంజింపజేసిన పిగ్మాలియన్ నాటకం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఐరిష్ నాటక రచయిత జార్జ్ బెర్నార్డ్ షా రచన చేసిన పిగ్మాలియన్ నాటకాన్ని చక్కగా ప్రదర్శించి రంజింపజేశారు. బుధవారం రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిషంబిత స్కూల్ ఆఫ్ డ్రామా ఆధ్వర్యంలో పిగ్మాలియన్ నాటకాన్ని ప్రదర్శించారు. జార్జ్ బెర్నార్డ్ షా రచించిన ఈ నాటకానికి ప్రముఖ రంగస్థల దర్శకుడు డా.రామ్ హోలగుండి దర్శకత్వం వహించారు. చక్కటి నటనతో నటీనటులు ఆకట్టుకున్నారు.

'రాజ్యశ్రీ, వీరరాఘవరావు సాహిత్య సేవ ఎనలేనది'

రవీంద్రభారతి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): స్వామి పరమార్థానందజీ బోధనల స్ఫూర్తితో ప్రస్థానశత్రయ మహాగ్రంథాలను ప్రచురించిన ప్రచార సేవలందిస్తున్న మద్దూరి రాజ్యశ్రీ, కస్తూరి వీరరాఘవరావులు పుణ్యదంపతులని వక్తలు అభివర్ణించారు. తెలుగు వర్సిటీలోని ఆడిటోరియంలో అజో-విభక్ష-కందాళం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్దూరి రాజ్యశ్రీ, కస్తూరి వీరరాఘవరావుల అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త, తెలుగు వర్సిటీ పూర్వ వీసీ ఆచార్య అనుమాండ్ల భూమయ్య హాజరై రాజ్యశ్రీ దంపతులను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సాహిత్య సేవలో నిమగ్నమవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎం.వి.ఆర్.శర్మ, డా.బుర్రా రామచంద్రశాస్త్రి, రావులపర్తి రాజేశ్వరి, వెలువోలు నాగరాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొని రాజ్యశ్రీ, వీరరాఘవరావులను ఘనంగా సన్మానించారు.